www.aksharamtelugudaily.com

సుఖ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

ఆదివారం, 19 మే 2024 పేజీలు : 4

### శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికకు

# పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి




- శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక మే 27న పోలింగ్, జూన్ 5న కౌంటింగ్
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల

2లో

### పెద్దపల్లిలో కలవరపెడుతున్న..

# నిశ్శబ్ద ఓటింగ్!?










- పోలింగ్ రోజు మారిన ఓటింగ్ సరళి
- కొప్పులను వెనక్కి నెట్టి వంశీని ఢీకొన్న గోమాసె
- గెలుపుపై కాంగ్రెస్ వర్గాల్లో ఆందోళన
- గతం కంటే 2.19 శాతం పెరిగిన ఓటింగ్
- బ్యాలెట్ బాక్స్ ల్లో అభ్యర్థుల భవితవ్యం
- గెలుపుపై ఎవరి ధీమా వారిదే

2లో..

తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ముగిసి వారం రోజులు కావస్తుంది. అయితే గెలుపు ఓటవీలపై, ఎవరి లెక్కలు వారు పెట్టుకుంటున్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు తామే గెలుస్తామని ధీమాగా ప్రకటించుకున్నారు. అయితే పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో మాత్రం పోలింగ్ రోజు ఓటింగ్ సరళిలో మార్పు రావడం కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు కలవరపడుతున్నారు. పెద్దపల్లి పార్ల మెంట్ స్థానం ఎస్సీ రిజర్వుడు కాగా, 42 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. ఇక్కడ కాంగ్రెస్ నుండి కాకా తనయుడు వివేక్ వెంకటస్వామి కుమారుడు గడ్డం వంశీకృష్ణ, బిఆర్ఎస్ తరపున మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బీజేపీ నుండి గోమాసె శ్రీనివాస్ పోటీలో అన్నారు. మొదటి నుండి త్రిముఖ పోటీ అయినప్పటికీ పోలింగ్ రోజు మారిన ఓటింగ్ నేపథ్యంలో మూడవ స్థానంలో ఉన్న గోమాసె, కొప్పులను. వెనక్కు నెట్టి వంశీని ఢీకొట్టిన తెలుస్తోంది. పట్టణాలతో పాంటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఓటర్ బిజేపీ వైపే వెలుగు చూపినట్టు స్పష్టమవుతోంది. ఈ నేపధ్యంలో పెద్దపల్లి ఎంపిగా గోమాసె గెలిచిన ఆశ్చర్య పోవాల్సిన పనిలేదని బీజేపీ వర్గాలు ఆనందంగా చెప్పుకుంటున్నారు. అయితే అభ్యర్థులు భావితవ్యం బ్యాలెట్ బాక్స్ భద్రంగా ఉంది. వచ్చే నెల 3న రామగిరిలోని జేఎన్టీయూలో జరిగే ఓట్లు లెక్కవులలో తేలనున్నది.

దొమ్మటి రాజేష్, అక్షరం ప్రతినిధి, పెద్దపల్లి

# తల్లి, తండ్రి తోడ్పాటుతో విద్యలో రాణిస్తున్న కాంపెల్లి సిస్టర్స్

- చదువులో ఇద్దరూ సరస్వతీ పుత్రికలే..!
- అక్క తన్మయి బాటలో.... చెల్లి కాంపెల్లి కిరణ్మయి .....
- వైద్య వృత్తే కీలక మంటున్న కాంపెల్లి తన్మయి, కిరణ్మయి



భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/అక్షరం న్యూస్: చదువే పునాదిగా.. విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు నినాదాన్ని నిజం చేస్తూ.. చదువులో సరస్వతి పుత్రికలుగా రానించి, పలువురి ప్రశంసలు అందుకుంటున్నారు పాల్వంచకు చెందిన కాంపెల్లి కనకేష్, సంధ్య దంపతుల గారాల పట్టీలు కాంపెల్లి తన్మయి, కిరణ్మయిలు. విద్యార్థికి ఆది గురువులు తల్లిదండ్రులు.. తల్లిదండ్రులు అందించే తోడ్పాటును తమ లక్ష్యానికి అనుకూలంగా మలుచుకొని విద్యాబుద్ధుల్లో అత్యుత్తమంగా రాణించడం విద్యార్థి లక్షణం. మిగతా2 లో..

# కన్న తల్లి, ఇద్దరు కూతుర్లను చంపిన కసాయి తండ్రి..

ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన వైరా ఏసిపి రెహమాన్, సిఐ సాగర్





2లో..

# పెద్దపల్లిలో కలవరపెడుతున్న నిశ్శబ్ధ ఓటింగ్!?

(మొదటి పేజీ తరువాయి)

**ఓటింగ్ సరళి ఇలా.....**

పెద్దవాల్లో పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలో 7 అసెంబ్లీ స్థానాలు ఉండగా 15,96,430 ఓటర్లు ఉండగా, 10,83,459 మంది తమ ఓటు వినియోగించుకున్నారు. గత 2019 ఎన్నికలతో పోల్చుకుంటే ఈసారి 2.19 శాతం ఓటింగ్ పెరగగా, మొత్తం 67.87 శాతం ఓటింగ్ నమోదు అయింది. అయితే పెరిగిన ఓటింగ్ ఎవరికి లాభం చేకూరుతుంది అనేది తెలియడం లేదు. అన్ని పార్టీల అభ్యర్థులు ఏ నియోజకవర్గంలో ఎన్ని ఓట్లు వస్తాయి, గెలుస్తే వచ్చే మెజార్టీ ఎంత అని లెక్కలు వేసుకుంటున్నారు.

**ప్రతిష్టాత్మకంగా తీసుకున్నా.. కాంగ్రెస్లో కంగారు....**

పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికను ఇక్కడి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రతిష్టాత్మకంగా తీసుకోని, అదే స్థాయిలో ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో పార్టీ అధికారంలో ఉండటంతో పాటు పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉండటం తమ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీ గెలుపు లాంఛనమే అనే కాంగ్రెస్ వర్గాలు భావించాయి. పార్లమెంట్ ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు మొదట అసంతృప్తులను అందరిని ఒక త్రాటి పైకి తీసుకువచ్చారు. గడ్డం వంశీ అభ్యర్థిత్వాన్ని ఎస్సీ కులాలు వ్యతిరేకించాయి. అయినా కాంగ్రెస్ పార్టీ అండ, ఎమెతల బలం, కాక, వివేక్ వారసత్వంతో తన గెలుపు నల్లేరు మీద నడకే అనే ధీమాతో గడ్డం వంశీ ఉన్నారు. అనూహ్యంగా పోలింగ్ రోజు ఓటింగ్ బీజేపీ వైపు మళ్ళడం కాంగ్రెస్ వర్గాలను కలవరపెడుతున్నాయి.

**పని చేసిన నమో ధరిష్మా ౧ జై శ్రీరాం నినాదం..**

గతంలో యువతకే పరిమితమైన బీజేపీ, ప్రస్తుతం 50 నుండి 60 సంవత్సరాల వయస్సు ఉన్న వారిని కూడా ఆలోచింపజేసింది. పెద్దపల్లిలో బీజేపీ అభ్యర్థిగా పోటీలో ఉన్న గోమాస శ్రీనివాస్ పెద్దగా పరిచయం లేకపోయినా, ప్రచారం కూడా అంతంత మాత్రమే చేసినప్పటికీ ఓటర్లు బీజేపీ వైపు మళ్ళడం ఇందుకు నిదర్శనం. ఇక్కడ ఖచ్చితంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఛరిష్మా, జైశ్రీరామ్ నినాదం పని చేసిందని చెప్పవచ్చు. పోలింగ్ రోజున అనూహ్య రీతిలో బీజేపీ వైపు మళ్ళిన ఓటింగ్ సరళి తెలియజేస్తోంది. ప్రారంభంలో మూడవ స్థానంలో ఉన్న గోమాస శ్రీనివాస్, కొప్పుల ఈశ్వర్ ను వెనక్కి నెట్టి గడ్డం వంశిని ఢీ కొట్టినట్టు ఎన్నికల సరళని బట్టి స్పష్టమవుతుంది. అయితే తామే గెలుస్తామనే ధీమలో బీజేపీ వర్గాలు ఉన్నాయి.

**అంతర్మధనంలో బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల**

ప్రారంభంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల మధ్యనే ప్రధాన పోటీ ఉంటుందని భావించినప్పటికీ, ఊహించని విధంగా బీజేపీ పుంజుకోవడంతో బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అంతర్మదనంలో పడినట్టు తెలుస్తుంది. రామగుండం, ధర్మపురి నియోజక వర్గాలతో ఉన్న అనుబంధంతో పాండు గతంలో సింగరేణి కార్మికుడైన తనకు సింగరేగి కార్మికులు అండగా నిలుస్తారని భావించారు. రామగుండంలో కేసీఆర్ సభ సక్సెస్ కావడంతో కొంత జోష్ వచ్చినప్పటికీ, చివరగా ఓటింగ్ సరళీ మారడంతో ఆలోచనలో పడినట్టు తెలుస్తోంది.

ఏది ఏమైనా జూన్ 3వ తేదీ వరకు ఎవరు గెలుస్తారో వేచి చూడక తప్పదు.

# కన్న తల్లి, ఇద్దరు కూతుర్లను చంపిన కసాయి తండ్రి...

**ఖమ్మం/ తల్లాడ మే 18 (అక్షరంన్యూస్):** ఓ మహిళతో రెండు సంవత్సరాలుగా సహజీవనం వచ్చేస్తూ అక్రమ సంబంధం పెట్టుకొని ఆస్తికోసం కన్నతల్లిని కడుపుని పుట్టిన ఇద్దరు చిన్నారులను హత్య చేసిన మానవత్వం లేని ఓ కసాయి తండ్రి.

భార్య చనిపోయిన తర్వాత పరాయి మహిళ వ్యామోహం లో పడి కడుపులో పుట్టిన పిల్లలను కన్న తల్లిని వదిలిపెట్టి మరో మహిళతో సహజనం చేస్తూ చిన్నపిల్లల యోగక్షేమాలు వారి చదువులు తిండి తుప్పల్ని కూడా పట్టించుకోకుండా వారిని వదిలేసి మొదటి భార్యకు వచ్చిన ఎకరం పొలం, ఇంటి స్థలం, డబల్ బెడ్ రూమ్ పై కన్నేసి ఎలాగైనా ఆస్తిని కాజేయాలని పథకం పన్ని చివరకు కన్నతల్లిని కడుపున పుట్టిన ఇద్దరు చిన్నారులు హత్య చేసి పారిపోయాడు. అత్తగారు వైపు నుండి భార్యకు వచ్చిన ఎకరం పొలంపై కన్నేసి భార్యని రెండు సంవత్సరాల క్రితం చంపి సహజ మరణంగా చిత్రీకరించి కేసు లేకుండా చేసి ఆస్తి తనకే వస్తుందనుకొని కలలగన్న పిట్టల వెంకటేశ్వర్లు ఆశలను ఊరు పెద్దలు భార్య వైపు బంధువులు అడ్డుకోవడంతో ఆ పథకం విఫలమైంది. దాంతో కొన్ని రోజులు స్తబ్దంగా ఉన్న వెంకటేశ్వర్లు. ఆస్తి తనకి రాకుండా అడ్డుగా ఉన్న కనిపెంచిన తల్లిని ఇద్దరు పిల్లల్ని అడ్డు తొలగించుకోవాలని పథకం ప్రకారం అర్ధరాత్రి ఇంటికి చేరుకొని మొదటగా తన తల్లిని దిండుతో మొఖంపై అదులు గొంతు పిసికి హత్య చేసి చిన్న కూతురు గొంతు నులిమి హత్య చేసి చివరగా పెద్ద కూతురుని ముఖంపై దిండు పెట్టి హత్య చేశాడు. గాఢ నిద్రలో ఉన్న ఆ ఇద్దరు చిన్నారులు వారిని ఎవరు చంపుతున్నారో ఎందుకు చనిపోతున్నారో కూడా తెలుసుకునే పరిస్థితి లేకుండా వారి ప్రాణాలు అనతవాయువుల్లో కలిసిపోయాయి.ఖమ్మం జిల్లా తల్లాడ మండలం గోపాలపేట గ్రామంలో కసాయి తండ్రి పిట్టల వెంకటేశ్వర్లు తల్లి పిచ్చమ్మ తోపాటు ఇద్దరు కూతుర్లు నీరజ(9), ఝన్సీ (6) లను హత్య చేసిన సంఘటన చోటుచేసుకుంది. గోపాలపేట గ్రామానికి చెందిన పిట్టల వెంకటేశ్వర్లు అనే వ్యక్తి గత 12 సంవత్సరాల క్రితం కల్లూరు మండలం లోకారం గ్రామానికి చెందిన దుర్గా ను పెళ్లి చేసుకున్నాడు. రెండు సంవత్సరాల క్రితం పిట్టల వెంకటేశ్వర్లు చేసుకున్న భార్యను హత్య చేశాడు కానీ అప్పుడు గ్రామ పెద్దలు కుటుంబ సభ్యులు కలిసి ఎలాంటి కేసు లేకుండా సామరస్యంగా పరిష్కారం చేశారు. కొన్ని రోజుల నుండి పిట్టల వెంకటేశ్వర్లు తల్లి వద్దకు వచ్చి తల్లి పిల్లల పేరుపై ఉన్న ఎకరం భూమిని తనకు రాసి ఇవ్వాలని పదేపదే ఒత్తిడి చేస్తున్నాడు. ఈ క్రమంలో తల్లి ఆస్తి ఎట్టి పరిస్థితుల్లో నీకు రాసి ఇవ్వను పిల్లలు ఇద్దరు ఉన్నారు వాళ్ళకి కావాలి వాళ్ల చదువులకి వారి పెళ్లిళ్లకి అవసరమని తేల్చి చెప్పడంతో శుక్రవారం అర్ధ రాత్రి ఇంటికి వస్తున్నాను అని ఇంటి పక్కన ఉన్నవారికి ఫోన్ చేసి పిలవడంతో ఫోన్ మాట్లాడడానికి పెద్ద కూతురు నీరజ తండ్రి చాలా రోజుల తర్వాత ఇంటికి వస్తున్నాడని ఎంతో ఆనందించింది. ఈ విషయం తన నాయనమ్మకు చెప్పడంతో సంతోషించింది కానీ తమను చంపడానికే వస్తున్నాడని వారు తెలుసుకోలేకపోయారు. హత్య చేసిన వెంకటేశ్వర్లు నడుచుకుంటూ మెయిన్ రోడ్డు వరకు వచ్చి అక్కడి నుండి ఖమ్మం వెళ్లి తనతో సహజీవనం చేస్తున్న త్రివేణికి విషయం చెప్పడంతో జరిగిన విషయం తెలుసుకోవడం కోసం గోపాలపేటలో ఉన్న వారికి ఫోన్ చేసి పిట్టల పిచ్చమ్మ ను పిలవమని ఫోన్ చేయగా వారు వచ్చి చూసి ఇంట్లో ముగ్గురు వికతజీవులుగా ఉన్నారని వారికి తెలపడంతో ఖమ్మం నుండి పిట్టల వెంకటేశ్వర్లు తో సహజనం చేస్తున్న త్రివేణి ఇద్దరు పారిపోయారు.రెండు సంవత్సరాలుగా పిల్లల ఆలనా పాలన చూడటానికి తండ్రి రాకపోయినా గోపాల్ పేటలో ఉన్న ప్రజలు తల్లి లేని ఆ ఇద్దరు పిల్లల్ని ఎంతో అల్లారం ముద్దుగా చూసుకుంటూ వారికి ఏ అవసరం వచ్చినా కలిసికట్టుగా సహాయం చేస్తున్నారు. వారి చదువులు కు ఎటువంటి ఆటంకం కలగకుండా ఆర్థికంగా సహాయం అందిస్తున్నారు. ఈ ముగ్గురి హత్యకు పథకం వేసింది పిట్టల వెంకటేశ్వర్లు తో సహజీవనం చేస్తున్న త్రివేణి కి సంబంధం ఉందని గ్రామస్తుల ఆరోపిస్తున్నారు. హత్య జరిగిన విషయం తెలుసుకున్న వైరా ఏసిపి రెహమాన్, సీఐ సాగర్, పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఖమ్మంలో విశ్వ విద్యాలయాన్ని స్థాపించాలి...




**ఖమ్మం/ తల్లాడ మే 18 (అక్షరంన్యూస్) ఖమ్మం :** విద్యా గుమ్మంగా భాసిల్లుతున్న ఖమ్మంజిల్లాలో విశ్వ విద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మణికంఠ రెడ్డి, పుట్టా లక్ష్మణ్ లు డిమాండ్ చేశారు. విద్యా రంగంలో ఆది నుంచి పేరెన్నిక గన్న ఖమ్మం పట్ల పాలక వర్గాలు వివక్ష ప్రదర్శిస్తున్నాయని వారు ఆరోపించారు. శనివారం ఖమ్మం సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మణికంఠ రెడ్డి మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో విద్యావ్యవస్థ గాడి తప్పిందని విద్యార్థుల జీవితాలతో గత ప్రభుత్వం చెలగాటమాడిందన్నారు. బిజెపి -విద్యను కాషాయికరణ చేసేందుకు ప్రయత్నిస్తుందని అందుకే నూతన జాతీయ విద్యా విధానాన్ని తెచ్చిందని దీనిని ఏఐఎస్ఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని మణికంఠ రెడ్డి తెలిపారు.రేవంత్రెడ్డి ప్రభుత్వం -టెట్ పరీక్షా కేంద్రాల ఏర్పాటులో అభ్యర్థులను ఇబ్బందులు పెడుతుందని ఆరోపించారు. దూర దూరంగా -పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం ఇబ్బందికరంగా మారిందన్నారు. పట్టభద్రుల శాసన మండలి -ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు ఓటు అడిగే హక్కు లేదన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు -ఏఐఎస్ఎఫ్ పూర్తి మద్దతు ప్రకటిస్తుందన్నారు. రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రైవేటు విద్యా సంస్థల్లో ఫీజుల వసూళ్లపై నియంత్రణ లేకపోవడంతో ఇష్టానుసారంగా వసూళ్లకు పాల్పడుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఫీజుల నియంత్రణను అమలు చేయాలని డిమాండ్ చేశారు. మధ్యతరగతి ప్రజలను కొన్ని విద్యా సంస్థలు దోపిడీ చేస్తున్నాయని లక్ష్మణ్ తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో నియమాకాలు త్వరితగతిన పూర్తి చేయాలని, మౌలిక వసతులను కల్పించాలని డిమాండ్ చేశారు. విద్యార్థి, యువకులతో పాలకులు చెలగాటమాడుతున్నారని ఇచ్చిన ఏ వాగ్దానాన్ని నిలబెట్టుకోవడం లేదన్నారు. యువత, విద్యార్థులను విస్మరించడమే బిఆర్ఎస్ ఓటమికి కారణమని లక్ష్మణ్ తెలిపారు. ఎంఎల్సి -ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నకు మద్దతునిచ్చి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, సతుకు ప్రవీణ్, రాష్ట్ర సమితి సభ్యులు మడుపల్లి లక్ష్మణ్, -వెంకటేష్, జిల్లా నాయకులు మధు, శివ, చందులాల్ తదితరులు పాల్గొన్నారు.

# శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మే.18/ అక్షరం న్యూస్:** వరంగల్, ఖమ్మం, నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక ఏర్పాట్లు వేగవంతం చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయ సమావేశ హాలులో ఏఆర్వోలు, నోడల్ ఆఫీసర్లు మరియు తహసిల్దార్లతో పోలింగ్ అధికారుల నియామకం, ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ, శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నిక పోలింగ్ ఈ నెల 27న, జూన్ 5న కౌంటింగ్ ఉన్నట్లు తెలిపారు. పోలింగ్ కు పోలింగ్ సిబ్బంది నియామకం చేయాలన్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు 55 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుచేస్తున్నట్లు ఆమె తెలిపారు . 76 మంది పివోలు, 76 మంది ఏపీవోలు, 160 మంది ఓపిఓ లు అవసరం ఉన్నట్లు, ఈ దిశగా సిబ్బంది ఏర్పాట్లు చేయాలన్నారు. పోలింగ్ విధులకు సిబ్బందిని నియమించాలన్నారు. పోలింగ్ సిబ్బందికి శిక్షణ కు ఏర్పాట్లు చేయాలన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలు కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్నందున ఏ దశలోనూ తప్పిదాలకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 40,106 మంది పట్టభద్రుల ఓటర్లు నమోదుకాగా, ఇందులో 22,590 మంది పురుషులు, 17,516 మంది మహిళలు ఉన్నారన్నారు. 5 ఫ్లయింగ్ స్క్వాడ్, 5ఎంసిసి బృందాలు ఏర్పాటుచేసి, నిఘా పకడ్బందీగా చేపట్టాలన్నారు. సెక్టార్ అధికారుల నియామకం పూర్తి చేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ఆర్డీవోలు, తహశీల్దార్లు సందర్శన చేసి, వసతుల కల్పన చూడాలన్నారు. బ్యాలెట్ పత్రాల తనిఖీ బృందం పోలీస్ గార్డ్ తో వెళ్లి తీసుకొని రావాలన్నారు. ఓటర్ స్లిప్పుల పంపిణీ ఎంతో ముఖ్యమని, ఓటరుకు తమ ఓటుహక్కు ఎక్కడ ఉందో తెలియాలని, కావున 100 శాతం ఓటరు స్లిప్పుల పంపిణీ చేయాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో ఉంటుందని, రిసిప్షన్ కేంద్రం నల్గొండలో వుండనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రూట్ల ఏర్పాటుకు కార్యాచరణ చేసి, రవాణా ప్రణాళికా చేయాలన్నారు. బందోబస్తు చర్యలు పకడ్బందీగా చేపట్టాలన్నారు.

**అమ్మ ఆదర్శ పాఠశాల పనులు సత్వరమే పూర్తి చేయాలి ...**

అనంతరం ఆర్డీవోలు, తాసిల్దార్లతో పెండింగ్ లో ఉన్న ధరణి, మీసేవ, ప్రజావాణి మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధరణి పోర్టల్ లో పెండింగ్ లో ఉన్న అన్ని దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాబోయే 15 రోజుల్లో దరఖాస్తులు అన్ని పూర్తి చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న సందర్భంలో విద్యార్థులు మీ సేవలో దరఖాస్తు చేసుకున్న కుల, ఆదాయ తదితర దరఖాస్తులు అన్ని సత్వరమే పరిష్కరించాలని విద్యార్థులు ఇబ్బందులకు గురికాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులన్నిటిని పరిష్కారానికి సత్వరమైన చర్యలు చేపట్టాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. వేసవి సెలవులు ముగిసి పాఠశాలలు తిరిగి ప్రారంభించడానికి ముందే అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన మరమ్మత్తుల పనులన్నీ పూర్తి కావాలనిఅధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, ఆర్డీవోలు మధు, దామోదర్ రావు, ఎన్నికల సూపర్డెంట్ దార ప్రసాద్, ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ రంగప్రసాద్, నోడల్ ఆఫీసర్లు, తహసిల్దారులు, మరియు ఎంపీడీవోలు సంబంధిత అధికారులు తదితరు పాల్గొన్నారు.

# తల్లి, తండ్రి తోడ్పాటుతో విద్యలో రాణిస్తున్న కాంపెల్లి సిస్టర్స్

(మొదటి పేజీ తరువాయి)



ఆ స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనం కాంపెల్లి సిస్టర్స్. చదువులో నేటిమేటిగా రాణిస్తున్న కాంపెల్లి తన్మయి, కిరణ్మయి ల చదువుల ప్రస్తానాన్ని ఓసారి పరిశీలిస్తే.. కాంపెల్లి తన్మయి పటేల్ రెజినా కార్మిల్ కాన్వెంట్ పాల్వంచలో 10వ తరగతి చదివి 10/10 జిపిఏ, ఇంటర్మీడియట్ నాగోల్ శ్రీ చైతన్య జూనియర్ కాలేజీలో చదివి 1000 కి 974 మార్కులు సాధించింది. ప్రస్తుతం ఖమ్మం మమత మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం విద్యను అభ్యసిస్తుంది. అక్క బాటలో తన్మయి చెల్లి కిరణ్మయి పటేల్ చదువే మైలురాయిగా దూసుకుపోతోంది. కిరణ్మయి పటేల్ రెజీనా కార్మెల్ కాన్వెంట్ లో 10 వ తరగతి విద్యనభ్యసించి 10/10 గ్రేడ్ పొందింది. ఇంటర్మీడియట్ హైదరాబాద్ శ్రీ చైతన్య జూనియర్ కళాశాల బాచుపల్లి లో చదివి 1000 కి 973 మార్కులు సాధించింది. టీఎస్ ఎంసెట్ మెడికల్ విభాగంలో 278 ర్యాంకుతో వైద్య విద్యను అభ్యసించేందుకు సిద్ధమవుతోంది. విద్యలో టాపర్లుగా నిలుస్తున్న కాంపెల్లి సిస్టర్స్ ను పలువురు ఆదర్శంగా తీసుకుంటున్నారు. పాల్వంచ ప్రముఖుల నుండి ప్రశంసలు పొందడం గర్వకారణంగా ఉందని తన్మయి, కిరణ్మయిలు తెలిపారు. వైద్యవృత్తితో సామాజిక సేవే లక్ష్యంగా వృత్తి ధర్మాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# కూరగాయలు పండ్ల షాపు ప్రారంబించిన తాజామాజీ సర్పంచ్



**కరీంనగర్/సైదాపూర్,మే18(అక్షరం న్యూస్):** మండల కేంద్రంలో కూరగాయలు పండ్ల షాపును తాజామాజీ సర్పంచ్ కొండ గణేష్ ప్రారంబించారు.ఆయన మాట్లాడుతూ ..మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని,సైదాపూర్ వేనక్కేపల్లి పెట్రోల్ పంపు ఎదురుగా బోయిని శ్రీనివాస్ లతా దంపతులు ఏర్పాటుచేసిన వెజిటేబుల్స్,ఫ్రూట్స్ షాప్ ను కొండ గణేష్ ముఖ్య అతిథిగా హాజరై శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కొండ గణేష్ మాట్లాడుతూ.. గతంలో ఫ్రూట్స్ కావాలంటే హుజురాబాద్, హుస్నాబాద్,కరీంనగర్ తదితర ప్రాంతాలకు వెళ్లి కొనుక్కోవలసిన పరిస్థితి ఉండేదని,ఇప్పుడు మన దగ్గరలోనే వెజిటేబుల్ షాప్ ను ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయం అన్నారు.వెజిటేబుల్స్,ఫ్రూట్స్ షాపును ఏర్పాటు చేసిన బోయిని శ్రీనివాస్ లతా దంపతులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.వినియోగదారులకు నాణ్యమైన కూరగాయలను, పండ్లను విక్రయించాలని వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ డైరెక్టర్ కొడగాని మోహన్ రావు,బొమ్మగాని రాజు గౌడ్,సైదాపూర్ మండలం భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు పున్నం రామ్మూర్తి,గౌరవ అధ్యక్షులు దూకిడి తిరుపతి,తాజా మాజీ ఉపసర్పంచ్ కొత్త మధుసూదన్ రెడ్డి,గడ్డం శేఖర్,అందే అనిల్, మాజీ వార్డు సభ్యులు కాలువల సాగర్,గాదపాక కార్తీక్,మోలుగురి రాజు,కల్వల ప్రశాంత్,భవన నిర్మాణ సంఘం సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- బిజెపి మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్విరాజ్ డిమాండ్**



**హనుమకొండ/భీమదేవరపల్లి/మే 18(అక్షరం న్యూస్):** అకాల వర్షంతో పంటలు నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని బిజెపి మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్విరాజ్ డిమాండ్ చేశారు. శనివారం పార్టీ నాయకులతో కలిసి మండలంలోని కొత్తకొండ లో ధాన్యం కొనుగోలు సెంటర్ లో తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని పరిశీలించి బాధిత రైతులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని, తడి ధాన్యాన్ని కొనుగోలు చేసి, క్వింటాకు రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొనుగోలు సెంటర్ లో తడిసి ముద్దయిన ధాన్యాన్ని వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించాలని కోరారు. ఆయన వెంట బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గండు సారయ్య, మండల ప్రధాన కార్యదర్శులు గుండెల్లి సదానందం, గోదాల సంపత్, శ్రీ రామోజీ శ్రీనివాస్, దొంగల వేణు, వేముల ప్రసాద్, బండారి కరుణాకర్, అయిత సాయి, రాణా ప్రతాప్, మాదుగుల దయాకర్, కంకల సదానందం, బొజ్జపూరి పృథ్వీరాజ్, లక్కిరెడ్డి మల్లారెడ్డి, సొప్పరి నవీన్, గుంటి ప్రవీణ్, రమేష్ తదితరులు ఉన్నారు.

# కార్మిక సమస్యల పరిష్కారమే ఏఐటీయూసీ లక్ష్యం



**- సింగరేణి పాఠశాలలలో సీబీఎస్ సిలబస్ ను ప్రవేశపెట్టాలి....**

**- ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్..**

**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/మే18/అక్షరం న్యూస్ :** పట్టణ పరిధిలోని ఏఐటియుసి కేంద్ర కార్యాలయం నందు ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ పాత్రికేయుల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గడిచిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీ విజయం సాధించిందన్నారు. కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయం నందు గుర్తింపు యూనియన్ గా ఏఐటీయూసీ కార్మికుల పక్షాన నిలబడిందన్నారు. అధికారికంగా గుర్తింపు ధ్రువపత్రం ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం సింగరేణి యాజమాన్యం అందజేస్తుందన్నారు. ఎన్నికల కోడ్ ఉన్నందున కార్మికుల ఉద్యోగ పదోన్నతి, బదిలీలు ఆగిపోయాయి అన్నారు. ఎన్నికల విధి నిర్వహణలో సింగరేణి అధికారులు ఉద్యోగులు సెక్యూరిటీ సిబ్బంది ఎంతో బాధ్యతగా ఎన్నికల విధులను నిర్వర్తించారు. వారికి ఎన్నికల సమయంలో రావలసిన అలవెన్సు అందించలేక పోయారన్నారు. సింగరేణి లోని ప్రతి ఏరియాలో ఉన్న ఆసుపత్రుల నందు సరైన అంబులెన్సును నడపాలన్నారు. స్కాలర్షిప్ మెరిట్ ను 57 మెటీరియల్ స్లాట్స్ గా అనుమతించి అందరికీ అందించాలన్నారు. కార్మికుల పిల్లలు ప్రైవేటు పాఠశాలల నందు చదువుతూ అధిక ఫీజుల భారం కార్మికులపై పడుతుందని చెప్పారు. సంస్థ ద్వారా నడుస్తున్న పాఠశాలల నందు సిబిఎస్ సిలబస్ను ప్రవేశపెట్టి కార్మికుల పిల్లలు విద్యలో అగ్రగామిగా నిలబడుటకు యాజమాన్యం కృషి చేయాలన్నారు. వేసవి కాలం కావడం వల్ల బహిర్గత గనులలో పనిచేస్తున్న కార్మికులకు మంచినీరు శీతల పానీయాలు అందించాలని యాజమాన్యాన్ని కోరారు. సింగరేణిలో పనిచేస్తున్న కార్మికుల పక్షాన నిలబడి వారి సమస్యలను అనునిత్యం వెంటాడి పరిష్కరించే యూనియన్ ఏఐటీయూసీ నే అని చెప్పారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, మల్లికార్జున్, రమణ మూర్తి, కిష్టఫర్, మాతంగి లింగయ్య, రాములు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎక్లాస్పూర్ గ్రామంలో పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన కార్యక్రమం



**కరీంనగర్/సైదాపూర్,మే18(అక్షరం న్యూస్):** ఎక్లాస్పూర్ గ్రామంలో పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానంలో ఆరాధన కార్యక్రమం నర్సింగోజు శ్రీనివాస్ఆధ్వర్యంలో ఆరాధన కార్యక్రమము నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విశ్వపతి రవీంద్ర చారి,కందుకూరి నిరంజన్,విశ్వపతి మురళీ, నర్సింగోజు సురేష్,కూరెల్ల చంద్రకళ,పెద్దోజు రాజేశ్వరి, విశ్వపతి భారతవ్వ,గోవిందమ్మ పూజారులు సుమన్,చందు చారి తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 5 విధిగా స్కూల్ డ్రెస్ యూనిఫామ్ మహిళా సంఘాలకు పెట్టిన కార్యక్రమాన్ని పూర్తి చేయాలి



**రాజన్న సిరిసిల్ల/ గంభీరావుపేట/ మే 18 (అక్షరం న్యూస్):** గంభీరావుపేట మండలంలో జూన్ 5 న స్కూల్ డ్రెస్ యూనిఫామ్ మహిళా సంఘాలకు పెట్టిన కార్యక్రమాన్ని పూర్తి చేయాలని అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాస్ తెలిపారు వారికి కావలసిన సూచనలు సలహాలు నాణ్యత పరమైన విషయాలలో తీసుకోవలసిన అంశాలు మరియు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమాన్ని అనుకున్న విధంగా తగు సమయంలో పూర్తి చేయాలని సూచించారు మరియు వీటికి కావలసిన కటింగ్ మిషన్లు అవసరం మేరకు కొనుగోలు చేసి సమయానుకూలంగా వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మల్లన్నను గెలిపించాలి

**-స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య**



**జఫర్ గడ్, మే18, అక్షరంన్యూస్ :** వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ గుర్తించి వరంగల్,ఖమ్మం, నల్గొండ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమించడం చాలా సంతోషమైన విషయం అని అన్నారు.మేధావులు, నిరుద్యోగులు, విద్యార్థులు విజ్ఞతతో ఆలోచించి ప్రజల పక్షాన నిలబడి కొట్లాడే ప్రశ్నించే గొంతుక అయినా తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఎమ్మెల్సీ ఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.